కోర్టుల క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మార్చి 21 : తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు కొంతం గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో నాంపల్లి కోర్టుల క్యాంటీన్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత, వంటగదితో పాటు కాంటీన్ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. వంటలకు ఉపయోగిస్తున్న వస్తువులను, ఎక్కడినుంచి కొనుగోలు చేస్తున్నారనే అంశాలపై క్యాంటీన్ యజమాని నుంచి పూర్తి వివరాల్ని సేకరించారు. వండిన పదార్థాల రుచినిసైతం పరిశీలించారు. వంటగదిలో అపరిశుభ్రత పట్ల పలు సూచనలు చేశారు. న్యాయవాదులకు చెందిన క్యాంటీన్‌లో పరిభ్రత పాటించి నాణ్యమైన ఆహార పదార్థాల్ని అందించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. లేనిపక్షంలో తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని యాజమాన్యానికి తెలిపారు. న్యాయవాదులతో పాటు కక్షిదారులకు కూడా భోజన వసతి కల్పించాలని తెలిపారు.

సజావుగా పదో తరగతి పరీక్షలు

పరీక్ష కేంద్ర వద్ద పదోతరగతి విద్యార్థులు

కాచిగూడ, మార్చి 21: పదోతరగతి పరీక్షలు శుక్రవారం సజావుగా జరిగాయి. కాచిగూడ పరిధిలోని మూడు సెంటర్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసాయి. అధికారుల ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్ష సెంటర్లలో విద్యార్థులు గంటకు ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పదో తరగతి పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

తాగు నీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లో తాగునీటి పైప్‌లైన్‌కు లీకేజీ ఏర్పడి నీరు వృథా అవుతుండంతో స్థానికులు ఈ విషయాన్ని కార్పొరేటర్ విజయ్‌కుమార్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కార్పొరేటర్ శుక్రవారం జలమండలి సిబ్బందిచే తాగునీటి పైప్‌లైన్ వాల్‌కు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఏఈ ప్రదీప్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేశ్, నాయకులు శ్రీనివాస్, ధన్‌రెడ్డి, శంకర్, యాదయ్య, మధు, సంతోష్‌చారి తదితరులు ఉన్నారు.

– గోల్నాక, మార్చి 21

ఆదర్శ కాలనీగా జైస్వాల్ గార్డెన్

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిసిన జైస్వాల్ గార్డెన్ ప్రతినిధులు

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, మార్చి 21: జైస్వాల్ గార్డెన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి గోల్నాక డివిజన్ లోనే ఆదర్శ కాలనీగా నిలిపామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఇటీవల కొత్తగా ఎన్నికైన గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ అసోసియేషన్‌తో పాటు మైసమ్మ దేవాలయ కమిటీ ప్రతినిధులు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 23న నిర్వహిస్తున్న ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరు కావాలని వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ... జైస్వాల్ గార్డెన్‌లో అన్ని మౌలిక వసతులు కల్పించడంతో పాటు మైసమ్మ దేవాలయాన్ని అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. కాలనీ మరింత అభివృద్ధిలో కొత్తగా నియమితులైన ప్రతినిధులు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జైస్వాల్ గార్డెన్ అసోసియేషన్ కొత్త అధ్యక్షుడులు మాదు సత్యంగౌడ్, శ్రీ మైసమ్మ దేవాలయ కమిటీ కొత్త అధ్యక్షుడు చెరుకు యాదవరెడ్డి తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

రేపు సంత్ శిరోమణి గురు రవిదాస్ జయంతి

అంబర్‌పేట, మార్చి21 : సంగర్ జాతి సంఘ విద్యానగర్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ ఆదివారం సంగర్ జాతి గురువు సంత్ శిరోమణి గురు రవిదాస్ 648వ జయంతిని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు కోలాస్కర్ లక్ష్మణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పింజరి నర్సింగ్‌రావు, కోశాధికారి కల్యాణి లక్ష్మణ్‌ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం శిబిరం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలను చేపట్టామన్నారు. తిలక్‌నగర్‌లోని ఉదయ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ కమ్యూనిటీహాల్‌లో ఉదయం 9 గంటలకు జరుగుతందని చెప్పారు. సంఘం సభ్యులందరు సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

చెస్ క్రీడలో పాల్గొన్న వైశ్య హాస్టల్ అధ్యక్షుడు, ప్రతినిధులు

కాచిగూడ, మార్చి 21: విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని వైశ్యహాస్టల్ అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్ అన్నారు. వైశ్య హాస్టల్ ఆధ్వర్యంలో క్యారం, బ్యాడ్మింటన్, చెస్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, క్రీడలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల రాజేశ్వర్ హాజరై మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పబ్బతి రవి ప్రసన్నకుమార్, కోశాధికారి రాజేశ్వరరావు, స్పోర్ట్స్‌చైర్మన్ శ్రీనివాస్, మేనేజర్ రమేశ్‌తో పాటు హాస్టల్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

నూతన డిపో మేనేజర్ వెంకటేశ్వర్లుతో బదిలీ అయి వెళ్తున్న డిపో మేనేజర్ రఘు

కాచిగూడ, మార్చి 21: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసినప్పుడే ప్రయాణికుల్లో గుర్తింపు ఉంటుందని కాచిగూడ ఆర్టీసీ నూతన మేనేజర్ సీహెచ్. వెంకటేశ్వర్లు అన్నారు. కాచిగూడ ఆర్టీసీ డిపోలో మేనేజర్‌గా పనిచేసిన టి.రఘు సిద్దిపేట ఆర్టీసీ డిపోకు బదిలీ అయ్యారు. హుస్నాబాద్ డిపోలో పనిచేస్తున్న వెంకటేశ్వర్లు కాచిగూడ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాచిగూ డ ఆర్టీసీ సిబ్బంది ఆధ్వర్యంలో రఘును ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. శ్రీనివాస్, అయోధ్య రాములుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కోర్టుల బార్ అసోసియేషన్ ఎన్నికలకు ముగిసిన నామినేషన్ల పర్వం

ముగ్గురు ఏకగ్రీవం

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మార్చి 21 : తెలంగాణలోని అన్ని బార్ అసోసియేషన్ల ఎన్నికలకు నోటిఫికేషన్లను జారీ చేయడంతో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. మార్చి 31వ లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని తెలంగాణ బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు అన్ని బార్ అసోసియేషన్ల ఎన్నికల నోటిఫికేషన్లను జారీ చేశాయి. బార్ కౌన్సిల్ ఉత్తర్వుపై తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై ఎలాంటి నిర్ణయం రాకపోవడంతో రంగారెడ్డి, నాంపల్లి కోర్టుల బార్ అసోసియేషన్లు మాత్రం ఆలస్యంగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నాంపల్లి క్రిమినల్ కోర్టుల బార్ అసోసియేషన్ ఎన్నికలకు శుక్రవారం నాటితో నామినేషన్ల పర్వం ముగిసింది. ప్రతి ఏడాది జరగనున్న ఎన్నికల్లో భాగంగా వచ్చేనెల 4వ తేదీన పోలింగ్‌ను ఏర్పాటు చేశారు. ముగిసిన నామినేషన్ల పర్వంలో సంయుక్త కార్యదర్శి గోపి, లేడీ రెప్రెజెంటెటివ్ పద్మావతి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ సాయిచంద్ ల ఎన్నిక ఏకగ్రీవమైంది. అధ్యక్ష పదవికి డి. వేంకటేశ్, రవికి షోర్, సల్మాన్, ప్రధాన కార్యదర్శి స్థానానికి రమణగౌడ్, వేణుగోపాల్ లు లైబ్రేరియన్ సెక్రెటరీ స్థానానికి కె. స్రవంతితో పాటు జి.రాజేందర్ బరిలో ఉన్నారు. 4వతేదీన పోలింగ్ అనంతరం సాయంత్రం ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల అధికారులు తెలిపారు.

ఎమ్మెల్సీ కవిత చిత్రపటానికి క్షీరాభిషేకం

బీసీ రిజర్వేషన్లను సాధించడంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్రపటానికి శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం నిర్వహించారు. సీనియర్ నాయకులు కోడూరి శ్రీధర్‌సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, అంబటి శ్రీనివాస్, చిరు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

– కార్వాన్, మార్చి 21

అంతర్జాతీయ అటవీ దినోత్సవం

అంతర్జాతీయ అటవీ దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

అబిడ్స్, మార్చి 21: అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా నాంపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాలలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్, వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సదస్సులో ఏర్పాటు చేశారు. జాతీయ పర్యావరణ వేత్త కె. పురుషోత్తంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, అడవుల సంరక్షణపై ప్రసంగించారు. జాతీయ పర్యావరణ పరిరక్షణ అభివృద్ధి మండలి సలహాదారు లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్, కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర ముఖర్జీ అడవుల రక్షణ, తీసుకోవల్సిన జాగ్రత్తలపై మాట్లాడారు. వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె. రామ్‌గోపాల్‌రెడ్డి ఈ సదస్సుకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడా లని సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అడవుల ప్రాముఖ్యతను వివరిస్తూ భారీ ర్యాలీని నిర్వహించారు. వైద్య నిపుణురాలు డాక్టర్ ఊహ మల్పూరు, తెలంగాణ సిటిజన్ కౌన్సి ల్ రాష్ట్ర శాఖ కార్యదర్శి హిట్టా ఉదయశ్రీ, కోఆర్డినేటర్ జి. నవీన్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐలమ్మ మహిళా యూనివర్సిటిలో..

జియాగూడ : అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో అటవీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. శుక్రవారం కళాశాలలో అడవుల ప్రాముఖ్యత, చెట్ల సంరక్షణ గురించి విద్యార్థులకు తెలిపారు. యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. డాక్టర్ సాయి భవాని సమన్వయంతో ప్రకృతి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, ప్రిన్సిపాల్ లోకపావని తదితరులు పాల్గొన్నారు.

అటవీ దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ ఆవరణలో మొక్కలు నాటుతున్న వైస్ చాన్సలర్ సూర్య ధనుంజయ్, ప్రిన్సిపాల్ లోకపావని

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ వేడుకలు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాజేందర్‌సింగ్, ప్రిన్సిపాల్ బాలభాస్కర్

చార్మినార్, మార్చి 21: సిటీ కాలేజీలో వికసిత్‌భారత్‌యూత్ పార్లమెంట్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రసింగ్ హాజరై మాట్లాడుతూ.. యువతను అన్ని కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ వేడుకలు నిర్వహిస్తున్నదని అన్నారు. ఈ ఫెస్టివల్‌లో యువత భాగస్వామ్యాన్ని, ఆలోచన విధానాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. హైదరాబాద్ నోడల్ జిల్లా కేం ద్రంగా ప్రభుత్వ సిటీ కళాశాల ఎంపికై ఈ వేడుకలు నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉం దని ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన అభ్యర్థులు 'ఒక దేశం ఒకే సారి ఎన్నికలు' అనే అంశంపై తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. సీనియర్ అధ్యాపకులు డా.యాదయ్య, జిల్లా యువజన అధికారి ఖుష్బూ గుప్తా, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా.డి.నాగరాజు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సుదక్షణ, డా.కృష్ణ చంద్ర, డా.కె.భాస్కర్, డా. వి. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ మైదానంలో ఇఫ్తార్ విందు

విందులో పాల్గొన్న సురేందర్‌రెడ్డి, ప్రభాశంకర్, సభ్యులు

అబిడ్స్, మార్చి 21 : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. శంకర్ జి సొసైటీ ఆధ్వర్యంలో ఏ ర్పాటుచేసిన ఈ విందులో ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలు న మాజ్ చేయడంతో పాటు ఖ ర్జూరాలను ఆరగించారు. ఎగ్జిబిషన్ సొసైటీ సెక్రటరీ సురేందర్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ ప్రభాశంకర్, సంయుక్త కా ర్యదర్శి డి. మోహన్, సభ్యు లు హరి నాద్ రెడ్డి, వినయ్‌కుమార్, వనం వీరేందర్, హనుమంతరావు, రంగారెడ్డి రాజేందర్, మంజిత్ రెడ్డి, ప్రేమ్‌రెడ్డి, సత్యేందర్, అశ్విన్ మార్గం, ప్రకాశ్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విదేశీ సంస్కృతి మోజులో నేటి సమాజం

చార్మినార్ మార్చి 21 : మన సంస్కృతిపై విదేశీ ప్రభా వం పడుతుందని ఎంబీటీ పార్టీ అధ్యక్షుడు ఫర్హతుల్లా ఖాన్ తెలిపారు. రంజాన్ మూడవ శుక్రవారాన్ని పురస్కరించుకొని మక్కామసీద్‌లో ఎంబీటీ ఆధ్వర్యంలో యోమల్ ఖురాన్ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజుకు ఐదు సార్లు నమాజ్ చేసేలా తల్లితండ్రులు పర్యవేక్షిం చాలని తెలిపారు. ప్రతి పండుగను కుటుంబ సమేతంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ అధికార ప్రతినిధి అంజాదూల్లాహ్ ఖాన్, ముస్తఫా మహమూద్, రాషెడ్ హమ్మీ, సికందర్ ఖాన్, అల్తాఫ్ నసీబ్ ఖాన్ పాల్గొన్నారు.

హాజ్రత్ అలీ వర్ధంతి

ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

చార్మినార్ మార్చి 21: హజ్రత్ అలీ వర్ధంతిని పురస్కరించుకొని షియా ముస్లింలు ఆయనను స్మరించుకుంటూ మాతం నిర్వ హించారు. చారిత్రక కట్టడమైన చార్మినార్‌లో షియా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా షియా ఉలెమాలు మాట్లాడుతూ.. హజ్రత్‌అలీని స్మరించుకుంటూ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో షియా ఉలెమాలుసయ్యద్ నిసార్ హుస్సేన్ ఆగా, సయ్యద్ ఇబ్రహీం ఆల్ జాజరీ తదితరుల ఆధ్వర్యంలో మాతం ర్యాలీ నిర్వహించారు.

కుళ్లిన మాంసం విక్రయం.. వ్యక్తి అరెస్ట్

● రూ. 1,50,000 విలువ చేసే మాంసం స్వాధీనం

చార్మినార్, మార్చి 21: ప్రజల ఆరోగ్యాన్ని హరించే విధంగా ఫ్రిడ్జ్‌లో నిల్వచేసి కుళ్లిన మాంసాన్ని అమ్ముతున్న ఓ వ్యక్తిని సౌత్, ఈస్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టాస్క్ ఫోర్స్ అదనపు డీసీపీ శ్రీనివాస్‌రావు తెలిపిన ప్రకారం.. డబీర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలోని మాతకిడికి కి చెందిన మిషాబుద్దీన్ (24)మాంస విక్రయాలు కొనసాగిస్తుంటాడు. మార్కెట్లో వినియోగదారులు కొనుగోళ్లు చేయని మేకలు, గొర్రెలు, ఇతర పశువులను అక్రమంగా కొనుగోలు చేసి నిందితుడు వాటిని తన సొంత నివాసానికి తరలిస్తుంటాడు. అక్కడే వాటిని వధిస్తూ శుభ కార్యాలతోపాటు ఇంటివద్ద అమ్మకాలు చేపడుతుంటాడు. ప్రజల రోగ్యానికి హాని కలిగించే విధంగా కుళ్లిన మాంసాన్ని అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు నిందితుడి ఇంటిపై దాడి చేసినట్లు డీసీపీ తెలిపారు. ఈ దాడుల్లో రూ. ఒక లక్షా 50 వేల విలువైన మాంసాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితుడిపై తదుపరి విచారణ నిమిత్తం డబీర్‌పుర పోలీసులకు అప్పగించామని తెలిపారు. ఈ దాడుల్లో సౌత్‌ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదాబాబు, ఎస్ ఐలు సాయిరాం, కవివద్దీన్, మధులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మాత్రలు మింగి స్వీపర్..

కాచిగూడ, మార్చి 21: త్వరగా వ్యాధి నయం కావాలని అధిక మోతాదులో మాత్రలు మింగి జీహెచ్ఎంసీ స్వీపర్ మృతి చెందింది. ఈ ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ జోత్స్న, ఎస్సై నరేశ్ వివరాల ప్రకారం.. కామ్‌గార్ నగర్‌కు చెందిన కృష్ణవేణి(41) జీహెచ్ఎంసీలో స్వీపర్‌గా పని చేస్తున్నది. రెండేళ్లుగా కృష్ణవేణి నడుం నొప్పితో బాధపడుతున్నది. ఎక్కడ చూయించుకున్నా నొప్పి తగ్గకపోవడంతో గురువారం మోతాదుకు మించి మాత్రలు మింగింది. దీంతో పరిస్థితి విషమించి మృతి చెందింది. కృష్ణవేణి భర్త సురేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అధికారం బీఆర్ఎస్‌దే

అబిడ్స్, మార్చి 21: ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సురేశ్ ముదిరాజ్ అన్నారు. గోషామహల్‌లో ఆయన మాట్లాడుతూ.. తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయలేదని అన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని వినతి

రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం చైర్మన్ సిరుగుమల్లె రాజు వస్తాద్ కోరారు. శుక్రవారం ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజు వస్తాద్, నాయకులు వెంకటేశ్‌తో కలసి వినతి పత్రం అందజేశారు. అంతేకాకుండా పలు అంశాలపై చర్చించారు.

– మెహిదీపట్నం, మార్చి 21

జగ్జీవన్‌రామ్‌నగర్‌లో మంచినీటి సమస్య పరిష్కారం

బస్తీవాసులతో బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్ కుమార్‌గౌడ్

అబిడ్స్, మార్చి 21: బేగం బజార్ డివిజన్ పరిధిలోని జగ్జీవన్ రామ్ నగర్‌లో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించినట్లు గోషా మహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఏం.ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. కొద్దిరోజులుగా జగ్జీవన్ రామ్ నగర్‌లో మంచినీటి సమస్య తో స్థానికులు ఇబ్బందులకు గురవుతుండటం దీనికి తోడు పవర్ బోర్ పాడవటంతో స్థానికులు గురువారం రాత్రి తనను కలిసి మంచినీటి సమస్య గురించి వివరించారు. దీంతో అదే రోజు రాత్రి జగ్జీవన్ రామ్ నగర్‌లో పర్యటించి సమస్య తీవ్రతను తెలుసుకుని శుక్రవారం సంబంధిత అధికారులతో చర్చించి నట్లు తెలిపారు. జగ్జీవన్ రామ్ నగర్‌లో పాడైన పవర్ బోర్‌కు రిపేర్ నిమిత్తం పవర్ బోర్ విడి భాగాలు తొలగించి మరమ్మతుల కోసం పంపడంతోపాటు అప్పటివరకు ప్రజల మంచినీటి అవసరాల కోసం వాటర్ ట్యాంకర్ల ద్వారా బస్తీ వాసులకు మంచినీరు సరఫరా చేయిస్తున్నట్లు తెలిపారు. దీంతో ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని ఆనంద్ కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

రేపు అహల్యా దేవి నాటక ప్రదర్శన

వివరాలను వెల్లడిస్తున్న విశ్వమాంగల్య సభ జాతీయ సహ సంఘటన కార్యదర్శి గాయత్రి, శృతి, ఆశ జ్యోతి, డాక్టర్ పూనమ్

అబిడ్స్, మార్చి 21: ధర్మ పరిరక్షకురాలు అహల్యాదేవి 300వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 23న నగరంలో రాష్ట్ర సమర్థ - దేవి అహల్యాకీ పుణ్యగాథ పేరిట నాటికాన్ని ప్రదర్శించనున్నారు. అహల్యా దేవి జీవిత చరిత్రను ప్రజలకు పరిచయం చేసే ఉద్దేశంతో కుటుంబ విలువల పరిరక్షణే ధ్యేయంగా విశ్వమాంగల్య సభ ఆధ్వర్యంలో నగరంలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో ఈ నాటిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. .ఈ మేరకు శుక్రవారం నగరంలో ఏర్పా టు చేసిన కార్యక్రమంలో విశ్వ మాంగళ్య సభ జాతీయ సహా సం ఘటన కార్యదర్శి గాయత్రి లోమ్టే, హైదరాబాద్ నగర అధ్యక్షురాలు బి. శృతి, కార్యదర్శి డాక్టర్ పి. ఆశాజ్యో తి, సమన్వయకర్త డాక్టర్ పూనమ్ నోముల్వార్లు వివరాలు వెల్లడించారు. సాయంత్రం ప్రారంభమ య్యే ప్రదర్శనకు పారిశ్రామికవేత్త భగవతిజీ మహేశ్ బల్ద్వా, సంస్థ జాతీయ ఉపాధ్యక్షురాలు నళిని హా వ్రే లు హాజరుకానున్నారని చెప్పా రు. నాగపూర్‌కి చెందిన 45 మంది కళాకారుల బృందం ఈ నాటికను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. దేశంలోని 51 ప్రాంతాల్లో నాటిక ప్రదర్శించనున్నారని, ఇప్పటికే 21 ప్రాంతాల్లో ప్రదర్శనలు పూర్తయ్యాయని అన్నారు. ఏక్ శ్యామ్ .. దేశ్ కే నామ్ ట్యాగ్‌లైన్‌తో నిర్వహించనున్న నాటిక ప్రదర్శనకు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో జ్యోతిర్లింగాల పునర్నిర్మా ణం... ఆలయాల అభివృద్ధి... ధర్మ పరిరక్షణకు... అహల్యా దేవి చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.

మహిళలకు అండగా ఉంటాం

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, వారికి అండగా ఉంటామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. శుక్రవారం టోలిచౌకి ఎమ్మెల్యే కార్యాలయంలో మహిళలు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

– మెహిదీపట్నం, మార్చి 21

ఇఫ్తార్ విందు

నాంపల్లి నియోజకవర్గం అహ్మద్నగర్ డివిజన్ ఫస్ట్ లాన్సర్ ఈద్గా మైదానంలో శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ విందుకు ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

– మెహిదీపట్నం, మార్చి21

దోమల నివారణకు చర్యలు

ప్రజలకు దోమలతో ఇబ్బందులు కలుగకుండా ఉండటానికి జీహెచ్ఎంసీ సర్కిల్-13 మలేరియా విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కార్వాన్ నియోజకవర్గంలోని నానల్ నగర్ డివిజన్‌లో ఉన్న బుల్కాపూర్ నాలా ప్రాంతంలో డ్రోన్‌తో రసాయన ద్రవాలను పిచికారీ చేయించారు. ఈ పనులను నానల్ నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్ పర్యవేక్షించారు.

– మెహిదీపట్నం, మార్చి 21

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆర్టీఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మెహదీపట్నంలోని ప్